ప్రచురణార్థము

**భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము**
**సివిల్ అప్పీలెట్ అధికారపరిధి**
**సివిల్ అప్పీల్ సంఖ్య–9916/2017**
[ స్పెషల్ లీవు పిటిషన్ (సి) సంఖ్య. 32606/2014 ]

రాజా వెంకటేశ్వర్లు మరియు ఇంకొకరు ....... అప్పీలుదారు(లు)

వర్సెస్

మాడా వెంకట సుబ్బయ్య మరియు ఇంకొకరు ...... ప్రతివాది (లు)

**తీర్పు**

**కురియన్, న్యాయమూర్తి,**

1. అనుమతి మంజూరు చేయబడినది.

2. జూనియర్ సివిల్ జడ్జి , బద్వేల్ , ఆంధ్రప్రదేశ్ వారు ఓ.ఎస్. సంఖ్య.26/2001 కేసులో శాశ్వత నిరోధము ఆదేశించిన కారణము చే , అప్పీలుదారులు అట్టి డిక్రీని అమలు చేయమని ఎగ్జిక్యూషన్ కోర్టు వారిని కొరిరి. అట్టి డిక్రీ దాని చివరి దశకు చేరినదనుటలో ఎట్టి వివాదము లేదు. అట్టి డిక్రీని అమలు చేయువిధానములో వారు ,పోలీసు వారి రక్షణ కోరిరి , విభాగము 151 ,సిపిసి ప్రకారము వారు పోలీసు రక్షణ కొరకు అర్జీ చేసిరి. ఎగ్జిక్యూషన్ కోర్టు అట్టి అర్జీని మంజూరు చేసినది. అయిననూ , ఉన్నత న్యాయస్థానము వారు అట్టి ఆదేశములో కలుగజేసికొనుచూ , ఆర్డర్ XXI, నిబంధన 32 ప్రకారము మాత్రమే అట్టి అర్జీని చేసుకొనవలెనని అభిప్రాయ పడినది.

3. ఉన్నత న్యాయస్థానము వారు వెలిబుచ్చిన అట్టి అభిప్రాయముతో ఏకీభవించుట కష్టమని మాకు తోచుచున్నది. శాశ్వత నిరోధము కొరకు అంతిమ డిక్రీ ఇవ్వబడినది డిక్రీ పొందిన వ్యక్తి ఓ.ఎస్. సంఖ్య. 26/2001లోని(ఇ.ఎ.సంఖ్య.64/2011 జూనియర్ సివిల్ జడ్జి , బద్వేల్) వారిచ్చిన డిక్రీని అమలు చేయవలసినదిగా ఎగ్జిక్యూషన్ కోర్టులో అర్జీ పెట్టుకొనిరి. ఆర్డర్ XXI నిబంధన 32 నిరోధక చర్యల కొరకు మంజూరు చేసిన డిక్రీని అమలు చేయుటకు

దోహదపడుననుటలో సందేహము లేదు. మరి విశేషముగా ఉపనిబంధన (5) ఈ క్రింది విధముగా తెలుపును:–

“(5)కాంట్రాక్టులోని ప్రత్యేక చర్య కొరకు డిక్రీనిమంజూరు చేసినపుడు లేక నిరోధక చర్యల కొరకైన డిక్రీనిఅమలు చేయనపుడు , అట్టి సందర్భముగా లేక వీటన్నింటి విషయములలోనూ,లేక ముందు తెలిపిన విధానములోనూచేయదగిన చర్యను చేయవలెననిడిక్రీ పొందిన వ్యక్తిని గాని , లేక వేరొక వ్యక్తిని గాని,కోర్టు వారిఆదేశాల ప్రకారము నియమించవచ్చును.దానికి అయిన ఖర్చును డిక్రీని పొందలేనిప్రతివాది భరించవలెను. అట్టి చర్యలు చేసుకొనునపుడు చేయదగిన వ్యయమును కోర్టువారి ఆదేశాలు ప్రకారము భరించవలెను. మరియు అట్టి ఖర్చును డిక్రీ వ్యయముతో కలిపి, దానిని రాబట్టవలెను. ”

4. అంతేగాని ,స్వాభావిక అధికార పరిధిని ఆశ్రయించుచూ , విభాగము 151సి.పి.సి. ప్రకారము పోలీసు రక్షణ కొరకు అర్జీ పెట్టినారనెడి కారణముతో ఉన్నత న్యాయస్థానము నిరాకరించవీలులేదు. మరియు అట్టి అర్జీ ఆర్డర్ XXI, నిబంధన 32 ప్రకారమే పెట్టాలనెడి అభిప్రాయము సరికాదు. మరియు ఎగ్జిక్యూషన్ కోర్టుకు పరిధి ఉన్నదా అనునది ముఖ్యమైన ప్రశ్న కానీ, అది వివాదాస్పదము కాదు. సరియైన నిబంధన ప్రకారము అర్జీ పెట్టలేదన్నదే ఇక్కడి విషయము. అంత మాత్రాన అర్జీని నిరాకరించుట సరియైన కారణము కాదు. ( మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ ది సిటీ ఆఫ్ అహమ్మదాబాద్ వర్సెస్జెన్ హీరాబెన్ మణిలాల్[1] మరియు టి. నాగప్ప వర్సెస్ వై. ఆర్. మురళిధర్[2]) ఈ కేసులో ,ఎగ్జిక్యూషన్ కోర్టుకు అధికార పరిధి ఉన్నచో , మరియు నిబంధనల ప్రకారము విధి విధానములు అనుసరించినచో , అట్టి చర్యను ఆమోదించవలెనని తెలిపిరి. ఒకవేళ డిక్రీని కోల్పోయిన ప్రతివాది ఏమైనా నష్టపోయేనా , లేక ఏదైనా ప్రతికూలత అతనికి ఏర్పడెనా , అను ప్రశ్న దీనికి సంబంధించినది. ఒకవేళ అలా జరగలేదని ప్రస్తుత కేసులో చెప్పినట్లుగా, జవాబు వస్తే , డిక్రీ అమలు చేయాలి. అందువలన వివాదాస్పద తీర్పు రద్దు చేయబడినది. అప్పీలు ఆమోదించబడినది. మరియు ఎగ్జిక్యూషన్ కోర్టువారిఆదేశములు యధాతథముగా ఉండును.

———————————

1 (1983) 2 ఎస్.సి.సి. 422

2 (2008) 5 ఎస్.సి.సి. 633

5. మరియు ఇట్టి ఆస్థికి సంబంధించి వేరే వివాదములున్నవనియు , మరియుప్రత్యేక చర్యల అమలు కొరకు కేసును దాఖలు చేసినట్లుగా ప్రతివాది / డిక్రీని పొందలేని వ్యక్తి తరపు విజ్ఞ న్యాయవాది పేర్కొనేను.

6. ప్రత్యేక చర్యల అమలు కొరకు దాఖలు చేసిన కేసు , డిక్రీని అమలు చేయు కార్యక్రమమునకు ఎలాంటి అవరోధము కాదని చెప్పనవసరము లేదు. ఎందుకనగా , అట్టి కేసు దాని విశిష్టతలపై నిర్ణయించబడి పరిష్కరించబడెను.

7. మిగిలి ఉన్న అర్జీ లేమైనా ఉన్నచో , అవి కూడా పరిష్కరించబడినవి.

8. ఖర్చుల విషయములో ఎలాంటి ఆదేశము లేదు.

(న్యాయమూర్తి)........

(కురియన్ జోసఫ్)

(న్యాయమూర్తి)........

(ఆర్. భానుమతి)

న్యూఢిల్లీ;
జూలై 31, 2017.